## చిరుధాన్యాల వినియోగంపై అవగాహన సదస్సు

కాశీబుగ్గ, డిసెంబర్ 9 : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో చిరుధాన్యాల వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్ సందర్భంగా శనివారం చిరుధాన్యాల ఉపయోగాలు, వినియోగంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ ఆఫీసర్ అంబటి శ్రీజన్ చిరుధాన్యాల విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో 10వ బెటాలియన్ ఎన్‌సీసీ కేడెట్లు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**మెడనొప్పి వేధిస్తుందా..**



★మెడనొప్పి తీవ్రంగా ఉండి, మెడ ఎటు కదిలించిన వంగినా మెడనొప్పి తీవ్రంగా వేధిస్తుంటే సంప్ర: డా.పొట్లపల్లి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214. NTW-323102

**WANTED**



★ప్రముఖ ప్రైవేట్ సంస్థలో పని చేయుటకు స్త్రీలు (టెలికాలర్స్), పురుషులు, రికవరి బాయ్స్, జాబ్ సోర్సింగ్ పద్ధతిలో పని చేయుటకు ANM, GNM లు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: 9030538473, 9963415295. NTW-322874

**CHANGE OF NAME**

★I, KONDAKURI NAVEEN KUMAR (Old Name), R/o. H.No. 22-7-92/1/G3, Gouthami Nagar, Warangal Mandal, Warangal Dist.- 506002, T.S., India have Changed my name to KANDUKURI NAVEEN KUMAR, S/o. KANDUKURI CHANDRAIAH (New Name), For all future purposes. NTW-16833

★వంట మనిషి లేడీస్ హాస్టల్‌లో పని చేయుటకు కావలెను. రాంనగర్, హన్మకొండ. సంప్రదించండి సెల్: 9440804437, 8522050428. NTW-00

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830. NT-314474

**REAL ESTATE**



**వ్యవసాయ భూమి అమ్మబడును**

★రెండు ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. Near: వంగపల్లి క్రాస్ రోడ్, గ్రామం: లక్ష్మీపూర్, పరకాల-హుజూరాబాద్ హైవే, మం. కమలాపూర్, జిల్లా: హనుమకొండ. సెల్: 8121374317. NTW-00

**సెప్టిక్ ట్యాంక్ క్లీనర్**



★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455. NTW-315036

**కుడా లే-అవుట్ ప్లాట్లు అమ్మకం**

★GWMC పరిధి ధర్మారం, నర్సంపేట్ రోడ్ న్యూ వెంచర్ 20 ఎ. బుకింగ్ మొదలైంది. మా పాత వెంచర్లో రీసెల్లింగ్ ప్లాట్లు కలవు. వరంగల్ కీర్తి నగర్, ఆరేపల్లి, చింతగట్టు, ఓగ్లాపూర్, ఘనపూర్ (స్టే), O/o. సుబేదారి, HNK. T.స్వామి. సెల్: 9618331226. NTW-5805

**కమర్షియల్ బిల్డింగ్ లీజు/ రెంటు**

★హన్మకొండ-కరీంనగర్‌కు వెళ్లే మెయిన్‌రోడ్డుపై, చింతగట్టు R.T.O & O.R.R. కు దగ్గర 33x110 (3600 Sft.) ఓపెన్ కమర్షియల్ బిల్డింగ్ షోరూంలకు (2&4) Any కమర్షియల్ (గ్లాస్‌హాస్, ఫైవ్‌స్, రెస్టారెంట్స్, హాస్పిటల్స్‌కు అనుకూలం) గలదు. Lease/ Rent కు ఇవ్వబడును. Cont. 9866924417. NTW-321477

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565


# జూడో పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

- ఐదుగురికి బంగారు, ఆరుగురికి రజత, నలుగురికి కాంస్య పతకాలు



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి

మడికొండ, డిసెంబర్ 9 : మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థినులు జూడో పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ దాసరి ఉమామహేశ్వరి తెలిపారు. ఇటీవల పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో జరిగిన 8వ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూడో పోటీల్లో ఐదు బంగారు, ఆరు రజత, నాలుగు కాంస్య పతకాలను గెల్చుకున్నట్లు ఆమె చెప్పారు. నిరీక్షణ (36 కేజీల విభాగం), కీర్తి (40కేజీ), సాయిరష్మిత (48కేజీ), హన్సిక (52కేజీ), విద్య(57 కేజీల విభాగంలో) బంగారు పతకాలు సాధించారు. అలాగే దీపిక (28కేజీ), అనుప్రియ (32కేజీ), పవిత్ర (44కేజీ), నక్షత్ర (48కేజీ), సాయిప్రీతి (52కేజీ), కావ్య (57కేజీల విభాగంలో) సిల్వర్ పతకాలు గెల్చుకున్నారు. అదే విధంగా శ్రావణి (48కేజీ), తేజశ్రీ (52కేజీ), అనుష్క (57కేజీ), సాయిశరణ్య (57కేజీల విభాగంలో) కాంస్య పతకాలు సాధించారు. ఇందులో బంగారు పతకాలు గెల్చుకున్న ఐదుగురు విద్యార్థులు ఈనెల 15 నుంచి 18వ తేదీ వరకు కేరళ రాష్ట్రం కొచ్చిలో నిర్వహించే జాతీయ స్థాయి సబ్ జూనియర్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను జేఎఫ్ఐ ట్రెజరర్ కైలాష్ యాదవ్, ఆర్సీవో ఎస్ విద్యారాణి, ప్రిన్సిపాల్ దాసరి ఉమామహేశ్వరి, కోచ్ నాగరాజు, పీడీ పద్మ, పీఈటీ సరిత అభినందించారు.

## ఎల్ఎల్‌బీలో ప్రవేశాలకు చివరి కౌన్సెలింగ్

హనుమకొండ, డిసెంబర్ 9 : టీఎస్ లాసెట్, టీఎస్ పీజీఎల్‌సెట్ -2023 ద్వారా ఎల్ఎల్‌బీ మూడు సంవత్సరాలు, ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సు, ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలకు రెండో, చివరి రౌండ్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆదర్శ లా కళాశాల ప్రిన్సిపాల్ ప్రతిభా రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సులను ఈ నెల 11వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే మొదటి ఫేజ్‌లో సర్టిఫికెట్లు నమోదు చేసి అప్‌లోడ్ చేయని అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు స్కాన్ చేసి సమర్పించాలన్నారు. ఇప్పటికే నమోదు చేసుకున్న అభ్యర్థులు సర్టిఫికెట్లు పొందరాదన్నారు. సర్టిఫికెట్ల ధ్రువీకరణ ఈ నెల 11వ తేదీ నుంచి 13 వరకు, రెండో దశ వెబ్ ఎంపికలు 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఉంటాయన్నారు. తాత్కాలికంగా ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 19న రిపోర్టింగ్ చేయాలని, ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు.

## బస్టాండ్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

వరంగల్ చౌరస్తా, డిసెంబర్ 9 : వరంగల్ బస్టాండ్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. శనివారం తెల్లవారుజామున బస్టాండ్ ఆవరణలో ఒక వ్యక్తి అచేతనంగా పడి ఉండడాన్ని గుర్తించిన వారు 108 సిబ్బందికి సమాచారం అందించారు. బస్టాండ్ చేరుకున్న వైద్య సిబ్బంది పరీక్షించి ఆ వ్యక్తి మృతి చెందినట్లు గుర్తించారు. దీంతో ఆర్టీసీ అధికారులు విషయాన్ని ఇంతేజార్‌గంజ్ పోలీసులకు తెలుపగా, వారు ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని ఎంజీఎం దవాఖాన మార్చురీకి తరలించారు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు ఆధారాలు లభించలేదని, ఆర్టీసీ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఇంటర్ విద్యార్థుల ఘర్షణ

న్యూశాయంపేట, డిసెంబర్ 9 : భట్టుపల్లి గ్రామ పరిధిలోని ఎస్ఆర్ ప్రైమ్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ విద్యార్థిపై మరో ఐదుగురు విద్యార్థులు దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధిత విద్యార్థి సోదరి కథనం ప్రకారం.. మూడు రోజుల క్రితం అకారణంగా కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న సాత్విక్‌పై అదే తరగతికి చెందిన ఐదుగురు విద్యార్థులు దుర్భాషలాడుతూ దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పగా, వారు కళాశాలకు వచ్చి ప్రిన్సిపాల్‌కు కంప్లైంట్ చేశారు. కాగా, సదరు విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి మాట్లాడుతామని చెప్పి పట్టించుకోలేదు. దీంతో బాధిత విద్యార్థి తల్లిదండ్రులు శనివారం కళాశాల ప్రాంగణంలో ఆందోళనకు దిగారు. అనంతరం విద్యార్థులు, కళాశాల మేనేజ్‌మెంట్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## పేపర్ ప్లేట్ల తయారీ యంత్రం వితరణ



పేపర్ ప్లేట్ల తయారీ యంత్రాన్ని ప్రారంభిస్తున్న దాతలు

కాజీపేట, డిసెంబర్ 9 : దర్గా కాజీపేట-భట్టుపల్లి రోడ్డులోని మదర్ ఫౌండేషన్ అనాథాశ్రమానికి జిల్లా చారిటబుల్ ట్రస్ట్ రూ. లక్ష విలువైన పేపర్ ప్లేట్ల తయారీ యంత్రాన్ని శనివారం సాయంత్రం అందజేశారు. ఎస్ఆర్‌ఎ కన్స్ట్రక్షన్స్ యాజమాని వాసిరెడ్డి మురళీధర్ రావు, సుధా ప్లాస్టిక్ యజమాని శ్రవణ్ యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమెరికాలో నివాసముంటున్న నగరానికి చెందిన జిల్లా సునీల్-మాధవి దంపతులు తమ కూతురు రాణి సుమేధ పేరు మీద యంత్రాన్ని అందించారని, ఇక్కడ తయారయ్యే పేపర్ ప్లేట్లను స్థానికులు వినియోగించుకుని ఆశ్రమానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు సంతోష్, సామాజిక కార్యకర్తలు రాధాకృష్ణ, హేమంత్ రెడ్డి, బోయ చందు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు చేయండి.. తక్షణమే స్పందిస్తాం

**వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా**

సుబేదారి, డిసెంబర్ 9 : ఫిర్యాదులు చేస్తే తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బాధితులు పోలీసు కమిషనరేట్‌లోని సెంట్రల్ కంప్లయింట్ సెల్‌లో లేదా 8712685061 లేదా 8712685070కు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. cccwarangal 99@gmail.com మెయిల్ ద్వారా కూడా ఫిర్యాదులు పంపించవచ్చని సీపీ తెలిపారు.



రాష్ట్రస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలను ప్రారంభిస్తున్న వెంకన్న, కైలాస్‌యాదవ్

## రాష్ట్రస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలు ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 9 : హనుమకొండ కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో మొదటిరోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకన్న, ఒలింపిక్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జనరల్ సెక్రటరీ కైలాస్ యాదవ్, తెలంగాణ కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామాంజనేయులు హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. క్రీడల్లో రాణించిన వారికి గుర్తింపు ఉంటుందని, రాష్ట్రస్థాయిలో రాణించి నేషనల్స్‌లో పాల్గొనాలని సూచించారు. అనంతరం హనుమకొండ కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఆర్గనైజర్ బండారి సంతోష్ మాట్లాడుతూ.. 20 జిల్లాల నుంచి సుమారు 500 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ ఎం మహిపాల్, ట్రెజరర్ పీ శ్రీనివాస్, హనుమకొండ కిక్‌బాక్సింగ్ సెక్రటరీ ఎస్ తిరుపతి, కర్ర వెంకటేశ్, సీహెచ్ సుప్రియ పాల్గొన్నారు.

## శ్రీనివాస కిడ్నీ సెంటర్‌లో అరుదైన శస్త్రచికిత్స



శస్త్రచికిత్స అనంతరం రోగితో డాక్టర్ రాంప్రసాద్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 9 : హనుమకొండలోని శ్రీనివాస కిడ్నీ సెంటర్‌లో అరుదైన కిడ్నీ శస్త్రచికిత్స చేసినట్లు ప్రముఖ యూరాలజిస్ట్ రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. హనుమకొండ వేయిస్తంభాల దేవాలయం ఎదురుగా ఉన్న శ్రీనివాస కిడ్నీ సెంటర్‌లో శనివారం ఆయన రోగి వివరాలను వెల్లడించారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామానికి చెందిన అలుగు లింగయ్య(65)కు కుడి కిడ్నీ మాత్రమే ఉందని తెలిపారు. ఈ కిడ్నీలో కూడా 90 ఎంఎం రాయి ఉండడంతో అనేక ఆస్పత్రుల చుట్టూ తిరిగాడని, చివరికి కిడ్నీ ఫెయిల్ అయ్యే సమయంలో తమ ఆస్పత్రిని సంప్రదించగా మల్టీట్రాక్ట్ పీసీఎన్ఎల్ విధానంలో శస్త్రచికిత్స పూర్తి చేశామన్నారు. ఎలాంటి కోత రక్తస్రావం లేకుండా ఆపరేషన్ పూర్తి చేశామని, గతవారం రోగిని డిశ్చార్జ్ కూడా చేశామన్నారు. హైదరాబాద్ లాంటి నగరాల్లో రూ.2.50 నుంచి రూ.3 లక్షల వరకు ఖర్చు అయ్యే ఈ సర్జరీని ఆరోగ్యశ్రీలో ఉచితంగా చేశామని తెలిపారు. ఆపరేషన్‌లో అనస్థీషియా వైద్యుడు డాక్టర్ సామ్రాట్, డాక్టర్ ఉపేంద్ర, డాక్టర్ ఆకాశ్ పాల్గొన్నారు.